నిజం వ్రాయదం మా ధర్మం

# వేద

T MEDIA | TELUGU DIGITAL

డిజిటల్ తెలుగు దినపత్రిక

11వ వార్షికోత్సవం ★ 2016 - 2026 ★ ధన్యవాదాలు!

విద్య, వైద్యం

విద్య | వైద్యం

2026 AUGUST 18 TUESDAY మంగళవారం

స్థానికం • జాతీయం • అంతర్జాతీయం • ఆర్థికం • వ్యవసాయం • ఉద్యోగాలు • ఆరోగ్యం • విద్య • ఆటలు • వినోదం

www.tmedia.net.in | editor@tmedia.net.in | ఖమ్మం | తెలంగాణ | భారత్ | Follow us:


## డిగ్రీ అర్హతతో 'నేషనల్ బుక్ ట్రస్ట్' లో ఉద్యోగాలు

ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్నారా? అయితే, మీకోసే గుడ్ న్యూ స్. నేషనల్ బుక్ ట్రస్ట్ ఇండియా పలు పోస్టులను భర్తీ చేసందఁకు నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ పోస్టులను ఒప్పంద ప్రాతిపదికన భర్తీ చేయనుంది. ఈ చరపలోనే అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచింటేది. ఈ నోటిఫికేషన్ దాఁరా మొత్తం ఎన్ని పోస్టులు భర్తపెపన్నరరా? జీతం ఎంత? అర్హతలు ఏమిటి? అనే వివరాలు ఈ స్టోరీలో చూద్దాం.

**పోస్టు పేరు - ఖాలీలు**

**అర్టిస్ట్ - 02**

**విభాగాలు:** పబ్లికే షన్, గ్రాఫిక్ డిజైనింగ్, పబ్లిసిటీ మెటీరియల్స్ డిజైనింగ్



**విద్యార్హతలు:** ఏదైనా గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుండి ఫైన్ ఆర్ట్స్, గ్రాఫిక్ డిజైన్‌లేదా సంబంధిత విభాగాల్లో గ్రాడ్యు యేషన్ పూర్తి చేయాలి. అలాగే ఆర్ట్ కాన్సెప్ట్ డెవలప్‌మెంట్/విజువలైజేషన్‌లో అనుభవం ఉండాలి. అదేవిధంగా అడ్వర్టైజింగ్ ఏజెన్సీ/పబ్లిషింగ్ హౌస్/ప్రభుత్వ రంగ సంస్థ నుండి బిల్ బోర్డ్, పోస్టర్, ఫోల్డర్, బుకలెట్, ప్రెస్/మ్యాగజైన్ ప్రకటనలు మొదలైన ప్రచార సామగ్రికి బుక్ డిజైనింగ్, గ్రాఫిక్ డిజైనింగ్‌లో కనీసం 5 సంవత్సరాల అనుభవం ఉండాలి. వివరగా ఫోటోషాప్, ఇన్‌డిజైన్, కోరల్‌డ్రా, సహా ఇతర సాఫ్ట్‌వేర్‌లపై పని చేయగల పరిజ్ఞానం కలిగి ఉండాలి.

**గరిష్ఠ వయోపరిమితి:** నోటిఫికేషన్ రిలీజ్ చేసిన నాటికి 45 సంవత్సరాలు మించకూడదు.

**వేతనం:** ఈ పోస్టులకు ఎంపికైన అభ్యర్థులకు నెలకు **రూ.70 వేల నుండి రూ.90 వేల వరకు** లభిస్తుంది.

## రైల్వేలో JE ఉద్యోగాలకు మరో భారీ నోటిఫికేషన్..



రైల్వే ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్న నిరుద్యోగులకు రైల్వే మంత్రిత్వశాఖ మరో తీపికబురు చెప్పింది. ఇండియన్ రైల్వేలో జూనియర్ ఇంజనీర్, డిపో మెటీరియల్ సూపరింటెండెంట్ పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుతూ రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు భారీ నోటిఫికే షన్ విడుదల చేసింది.

**ఈ నోటిఫికేషన్ కింద మొత్తం 3,993 జూనియర్ ఇంజినీర్ పోస్టులను** దేశవ్యాప్తంగా వివిధ RRBలు, రైల్వే జోన్లు, ప్రొడక్షన్ యూనిట్ల పరిధిలో భర్తీ చేయనుంది.

**తెలుగు రాష్ట్రాలకు సంబంధించి సికింద్రాబాద్ జోన్‌లో మొత్తం 110 పోస్టులు ఉన్నాయి.**

- అర్హత కలిగిన అభ్యర్థులు సెప్టెంబర్ 13, 2026వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు.
- ఎలక్ట్రికల్, ఇంజనీరింగ్, మెకానికల్, ఎస్ అండ్- టీ, స్టోర్స్ విభాగాల్లో ఈ పోస్టులను భర్తీ చేయనున్నారు.

## 'వైకల్యాన్ని మార్చలేకపోవచ్చు.. కానీ పట్టుదలతో తలరాతను మార్చవచ్చు'

చత్తీస్‌గఢ్‌లోని కల్యాణ్‌పూర్ గ్రామానికి చెందిన శీతల నలుగురు పిల్లల్లో ఒకరు. మిగతా పిల్లల్లా ఎలాంటి సమస్యలు లేకపోయినా.. శీతల రెండు చేతులు, ఒక కాలు లేకుండా జన్మించింది. దీంతో చిన్న చిన్న పనులకు కూడా ఇతరులపై ఆధారపడాల్సి వచ్చేది. ఆమె భవిష్యత్తు గురించి తల్లిదండ్రులు ఆందోళన చెందేవారు. అయితే శీతల లోటూ రాకూడదని, మిగతా పిల్లలతో సమానంగా పెంచాలని ఆమె తల్లిదండ్రులు నిర్ణయించుకున్నారు.

చదువుకోవాలన్న కోరికను శీతల తండ్రి హీరాలాల్ ప్రోత్సహించాడు. స్కూల్‌కు వెళ్తానని శీతల చెప్పినప్పుడు తొలుత కొంత సందేహించినా.. ఆమె పట్టుదలను చూసి ప్రోత్సహించాడు. కాలి వేళ్లతో పెన్సిల్ పట్టుకుని రాయడం నేర్పించాడు. అక్షరాలను సరిగ్గా రాయడం నేర్చుకోవడానికి ఆమెకు దాదాపు ఆరు నెలలు పట్టింది. ఆ తర్వాత వీల్‌చైర్‌లో పాఠశాలకు వెళ్లడం ప్రారంభించింది. శీతల చదివిన ప్రభుత్వ పాఠశాల ఆమె ఇంటికి సుమారు రెండున్నర కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. ఆమె తల్లి కొంత దూరం వరకు తీసుకెళ్లేవారు. మిగతా దారిని స్నేహితుల సహాయంతో పాఠశాలకు చేరుకునేది. చదువుతో పాటు బొమ్మలు వేయడం, వీల్‌చైర్‌లోనే డ్యాన్స్ చేయడం, వ్యాసరచన వంటి కార్యక్రమాల్లోనూ చురుగ్గా పాల్గొనేది.

**పదో తరగతిలో 92 శాతం**

తన వైకల్యాన్ని బలహీనతగా భావించని శీతల.. చదువులోనూ అద్భుత ప్రతిభ కనబరిచింది. పదో తరగతి పరీక్షల్లో 92 శాతం మార్కులు సాధించి పాఠశాల టాపర్‌గా నిలిచింది. అంతేకాదు, జిల్లా స్థాయి టాప్ ర్యాంకుల్లోనూ స్థానం సంపాదించింది. ఆమె పట్టుదల, ప్రతిభను చూసి గ్రామస్థులతో పాటు ఎంతో మంది స్ఫూర్తి పొందుతున్నారు.



భవిష్యత్తులో సివిల్ సర్వెంట్ కావాలన్నది శీతల కల. IAS సాధించి ప్రతి ఒక్కరికి నాణ్యమైన విద్య, ఆరోగ్యం అందేలా పనిచేయాలని ఆమె కోరుకుంటోంది. తనలాంటి వారికి కూడా పట్టుదలతో ప్రయత్నిస్తే జీవితంలో మార్పు సాధ్యమేనని నిరూపించాలనుకుంటోంది.

**'వైకల్యాన్ని మార్చలేకపోయినా.. పట్టుదలతో ప్రయత్నిస్తే మన తలరాతను మాత్రం మార్చుకోవచ్చు' అనే శీతల మాటలు ఆమె ఆత్మవిశ్వాసానికి అద్దం పడుతున్నాయి.**

శీతల పట్టుదల, ప్రతిభను గుర్తించిన సూరజ్‌పూర్. కలెక్టర్.. ఆమెకు ప్రభుత్వ పథకాల ద్వారా అవసరమైన సహాయం అందేలా చర్యలు తీసుకుంటున్నారు.

వైకల్యం మన శరీరానికి ఉండొచ్చేమో కానీ మన కలలకు, ఆత్మవిశ్వాసానికి ఉండాల్సిన అవసరం లేదు. జీవితంలో ఎదురయ్యే కష్టాలను చూసి వెనకడుగు వేయకుండా పట్టుదలతో ముందుకు సాగితే అసాధ్యమనుకున్న లక్ష్యాలను కూడా సాధించవచ్చు. మన బలహీనతలపై కాకుండా మనలో ఉన్న ప్రతిభ, సామర్థ్యాలపై దృష్టిపెడితే విజయం తప్పకుండా మన సొంతమవుతుంది. శీతల కథ మనకు చెప్పే గొప్ప పాఠం ఇదే.

